# భద్రాద్రి టీవీవీపీ ఆసుపత్రులు భేష్

సీఆర్ఎం జాతీయ బృందం కితాబు



వివరాలు 2లో

DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, నవంబర్ 10, 2025

# ఖాకీల కన్ను గప్పి

## మామూలు ముట్టజెప్పి






- బడా మోసానికి తెరలేపి
- లాటరీ పేరుతో టోకరా పెట్టే దిశగా
- రూ. 1.25 కోట్ల ఆస్తి అంటూ
- లాటరీ మాటున లూటీ చేసే ప్రయత్నం
- డ్రా పేరుతో దగాకు శ్రీకారం
- చట్టబద్ధతలేని వ్యవహారం
- మోసపోతున్న జనం
- 2500 మంది టార్గెట్
- ఒక్కో లాటరీ టికెట్ ధర రూ. 5001
- పోలీసులు హెచ్చరించిన డోంట్ కేర్ అన్నట్లుగానే
- భూపాలపల్లి జిల్లాలో రియల్ టర్ల బరితెగింపు
- కాళేశ్వరం కేంద్రంగా లాటరీ దందా

వివరాలు 2లో

చట్టబద్ధత లేని వ్యాపారం.. చట్టాన్ని సైతం లెక్కచేయని బరితెగింపు... పోలీస్ శాఖ చెప్పినా చెవికెక్కించుకోని తెగింపు... రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని అడ్డదారిలో కొనసాగించి చర్యల్లో భాగంగా కొందరు అక్రమార్కులు చేస్తున్న అనైతిక వ్యవహారం భూపాలపల్లి జిల్లా అడ్డాగా సాగుతోంది. లాటరీల పేరుతో అనుమతులకు దూరంగా కాళేశ్వరం కేంద్రంగా జరుగుతున్న ఓ అడ్డగోలు దందా పోలీస్ శాఖ పనితీరుకి ప్రశ్నార్థకంగా మారింది. చట్ట వ్యతిరేకమైన చర్యలను ఉపేక్షించమని ఓవైపు పోలీస్ శాఖ చెప్పుకొస్తున్నప్పటికీ కొందరు అక్రమార్కులు అందుకు భిన్నంగా దొడ్డిదారుల్లో దోపిడీలకు శ్రీకారం చుట్టడం విశేషం. జనం బలహీనతలను ఆసరాగా చేసుకుని భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో సాగుతున్న ఓ లాటరీ తంతు ప్రస్తుతం జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. ఏకంగా పోలీస్ శాఖ కన్నుగప్పి చట్ట విరుద్ధమైన లాటరీలను నిర్వహిస్తున్న ప్రబుద్ధులు దానికి సంబంధించిన ప్రచారాలను బహిరంగంగానే చేసుకుంటూ తమ బలుపును ప్రదర్శిస్తున్నారు. పోలీసులను లెక్కచేయకుండా రియల్టర్లు ఆడుతున్న అనైతిక దందా పట్ల నిరసన వ్యక్తమవుతున్నప్పటికీ పట్టించుకునే వారే కరువయ్యారు.

- డిడి 9 వార్త భూపాలపల్లి బ్యూరో



# నానమ్మా... నన్ను పాము కరిచిందే

## రక్తం వస్తోంది చూడు



2లో

నానమ్మ నాకు పాము కరిసింది.. రక్తం వస్తుంది చూడవే అంటూ భయంతో చెప్పిన ఆ బాలుడు పాముకాటుకు వైద్యం అందుబాటులో లేక ఏడేళ్ల ప్రాయంలోనే కానరాని లోకాలకు తిరిగి వెళ్ళాడు. హృదయ విధా రకమైన ఈ సంఘటన ఆ కుటుంబాన్ని విషాదంలోకి నెట్టేసింది. ఆ గ్రామమే మూగబోయింది. ఏడేళ్ల ఆ బాలునికి అప్పుడే నూరేళ్లు నిండాయంటూ ప్రతి ఒక్కరు కన్నీరు మున్నీరుగా విలపించారు. సరైన వైద్యం అందుకుని పాముగాటుకు సంబంధించిన ఇంజక్షన్ అందుబాటులో లేకపోవడం వల్లే బాలుడు మృతి చెందినట్లు స్పష్టమవుతుంది.

- డిడి 9 వార్త కన్నాయిగూడెం

- పాము కాటుకు ఏడేళ్ల బాలుడు బలి
- వైద్యుల నిర్లక్ష్యంతో ప్రాణాలు హరీ
- అందుబాటులో లేని వైద్యుడు
- పాము కాటుకు ఇంజక్షన్లు కూడా లేవన్న సిబ్బంది
- మెరుగైన వైద్యం కోసం తరలిస్తుండగానే మృతి
- వైద్యుల నిర్లక్ష్యమే కారణం అంటున్న తల్లిదండ్రులు
- బాలుడు మృతదేహంతో రహదారిపై రాస్తారోకో

# కాళేశ్వరంలో

# కార్తీక సందడి

- పులకించిన గోదావరి తీరం
- పుణ్యస్నానలు ఆచరించిన భక్తులు
- రూ. 5.79 లక్షల ఆదాయం

2లో



# ఖాకీల కన్ను గప్పి

## మామూలు ముట్టజెప్పి





చట్టబద్ధతలేని స్కీంలు లాటరి టికెట్ సంబంధించి పోలీస్ శాఖ తరపున ఎలాంటి అనుమతులు ఉండవని ఉండబోవని మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బంపర్ డ్రాలు లక్కీ స్కీములు లాటరీలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాటికి ఎలాంటి అనుమతులు ఉండవని తెలిపారు.

**నో పర్మిషన్స్**
**- మహాదేవపూర్ సీఐ**






**డిడి 9 వార్త భూపాలపల్లి బ్యూరో :** లాటరీ పేరుతో జనాలను లూటీ చేసే ఓ అనైతికమైన దందా భూ పాలపల్లి జిల్లాలో చోటుచేసుకుంది. కాలేశ్వరాన్ని కేంద్రంగా చేసుకొని చట్టబద్ధతలేని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అక్రమార్కులు తమ దొడ్డిదారి వ్యవహారాన్ని అడ్డుకోకుండా భారీగా ముడుపులు ముట్ట చెప్పారట. ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి కాళేశ్వరంలోని ఓ భవనాన్ని విక్రయించే క్రమంలో అడ్డదారి ని ఎంచుకున్నాడు. రూ. 1.25 కోట్లు విలువగల భవనంగా చెప్పబడుతున్న తన ఆస్తిని అమ్ముకునే చర్యల్లో భాగంగా చట్ట విరుద్ధమైన లాటరీ విధానాన్ని అవలంబిస్తున్నాడు. 2500 మంది ని లక్ష్యంగా చేసుకొని ఒక్కొక్కరి కి రూ.5001 చొప్పున లాటరీ టికెట్లను విక్రయిస్తూ అడ్డగోలు వ్యవహారాన్ని బరితెగించి మరీ కొనసాగిస్తున్నారు.. లాటరీ పేరుతో ఓ భవనాన్ని విక్రయించే క్రమంలో సదరు వ్యాపారి పోలీసులను సైతం లెక్కచేయడం లేదనే ప్రచారం జరుగుతుంది. వ్యాపారి లాటరీ టిక్కెట్ల వ్యవహారం పై గతంలో వివాదం తలెత్తిన నేపథ్యంలో పోలీస్ శాఖ హెచ్చరికలు జారీ చేసినట్లు సమాచారం. అయితే ఆ హెచ్చరికలు కాలక్రమంలో కాసుల మాటన కరిగిపోయాయని విమర్శలు వినిపిస్తున్నాయి. లాటరీ విధానం కరెక్ట్ కాదంటూ లాటీ శాఖ చెప్పినప్పటికీ వ్యాపారి తన భరి తెగింపు ధోరణిని తగ్గించుకోకుండా భవనాన్ని లాటరీ వేసే ప్రక్రియను మరింత వేగవంతం చేస్తూ వాట్సప్ గ్రూపుల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ పోతున్నాడు. ప్రజల అదృష్టాన్ని పరీక్షించుకోవాలని పోతే 5000 వస్తే కోటి పాతిక లక్షలు అనే నినాదాన్ని బహిరంగనే ప్రచారం చేస్తూ లాటరీ టికెట్లను యదేచ్ఛగా విక్రయిస్తున్నారు. పోలీసుల మొక్కుబడి తంతు..

కాలేశ్వరంలో ఓ భవనాన్ని విక్రయించే క్రమంలో వ్యాపారి లాటరీ ప్రక్రియను ఎంచుకోవడం వివాదాస్పదంగా మారుతున్న నేపథ్యంలో పోలీస్ శాఖ పై కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు లేని లాటరీలను నిర్వహిస్తూ జనాలను లూటీ చేసే దిశగా సాగుతున్న దొడ్డిదారి వ్యవహారంపై పోలీసులు సీరియస్ గా వ్యవహరించకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. లాటరీ పూర్తిస్థాయిలో వివాదాన్ని పూర్తిస్థాయిలో నివారించకుండా కేవలం హెచ్చరికలు చేసి చేతులు దులుపుకోవడం వెనక ఆంతర్యం ఏమిటనే ప్రశ్న వ్యక్తం అవుతున్నాయి. 2500 మందిని లక్ష్యంగా చేసుకొని సాగిస్తున్న లాటరీ దందాపై నిఘా విభాగం నిద్ర నటిస్తుందనే అపవాదిని ఎదుర్కొంటుంది. వాట్సాప్ సోషల్ మీడియా ద్వారా లాటరీ వ్యవహారాన్ని వ్యాపారి బహిరంగనే ప్రచారం చేసుకుంటూ పోలీసుల పనితీరును ప్రజల ముందు ప్రశ్నార్థకంగా మార్చేశాడు.

---

# నానమ్మా... నన్ను పాము కరిచిందే

## రక్తం వస్తోంది చూడు

**డిడి 9 వార్త కన్నాయిగూడెం :** పాఠశాలకు సెలవు కావడంతో అక్క అన్నలతో కలిసి ఆటాడుకుంటున్న ఓ ఏడేళ్ల బాలుడు జీవితానికి సెలవు ప్రకటించుకున్నాడు. కన్నాయిగూడెం మండలానికి చెందిన తిరునగిరి రాజు కుమారుడు హరినాథ్ సాయి (7) ఆదివారం సెలవు కావడంతో ఇంటి వద్ద అక్కతో కలిసి ఆటాడుకుంటుండగా పాము కరిచింది. వెంటనే ఈ విషయాన్ని బాలుడు తన నానమ్మకు తెలియజేశాడు. నానమ్మ నన్ను పాము కరిచింది రక్తం వస్తుంది చూడు అంటూ భయంతో వణికిపోతూ చెప్పిన ఆ బాలుడిని హుటాహుటిన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. ఆ సమయంలో అక్కడ వైద్యుడు అందుబాటులో లేకపోవడం పాము కాటుకు సంబంధించిన ఇంజక్షన్ సైతం వైద్యశాలలో లేవంటూ సిబ్బంది చెప్పడంతో బాలుడిని మెరుగైన వైద్యం కోసం ఏటునాగారం తరలించే ప్రయత్నం చేస్తుండగానే మృతి చెందాడు. దీంతో



ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొందిఏ డేళ్ల బాలుడికి అ ప్పుడే నూరేళ్లు ఉండడంతో గ్రామం దిగ్భ్రాంతికి గురైంది. సకాలంలో వైద్యులు అందుబాటులో ఉండకపోవడం సరైన వైద్యం అందే పరిస్థితి లేకపోవడం వల్లే తన కుమారుడు మరణించడంతో బాధితులు బాలుడు మృతదేహంతో రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. దీంతో ట్రాఫిక్ జామ్ అయింది. వైద్యుల తీరు పట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల కొరతపై ప్రజలు ఈ సందర్భంగా నిరసన వ్యక్తం చేశారు బాధితులు ధర్నా కారణంగా గంటలకొద్దీ ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీస్ రెవెన్యూ అధికారులు సంఘటన ప్రాంతానికిచేరుకొని ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. విషయం మంత్రి సీతక్కదృష్టికి వెళ్ళడంతో ఆమె దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు బాధ్యత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కాగా అందుబాటులోని వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్య సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బాధితులు డిమాండ్ చేశారు.

---

# కాళేశ్వరంలో కార్తీక సందడి

- పులకించిన గోదావరి తీరం
- పుణ్యస్నానలు ఆచరించిన భక్తలు
- రూ. 5.79 లక్షల ఆదాయం



**కాళేశ్వరం, నవంబర్ 09 (డిడి 9 వార్త):** పవిత్ర కార్తీక మాసం ని పురస్కరించుకోని మహదేదపూర్ మండలం కాళేశ్వరం లోని దక్షణా కాశీగా పెరొందిన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయం లో ఆదివారం సందర్భరంగా భక్తులతో పోటెత్తింది. ఇతర రాష్ట్రలు, వివిధ జిల్లాల తో పాటు సమీప మహారాష్ట్రం లోని పలు ప్రంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరవడంతో త్రివేణి సంగమం పులకించింది. ఈ సందర్భంగా కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయం కళకళ లాడింది. గోదావరి పుష్కర మాటిపై భక్తులు పుణ్యస్నానలు చేశారు. గోదావరి నదిలో భక్తులు కార్తీక స్నానలు ఆచరించి గోదావరి మాతకు దీపాలు వదిలి, సైకత లింగాలను పూజించి పరవశించిపోయారు. పవిత్ర కార్తీక మాసం పౌర్ణమి రోజున శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి రూ.5.79 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో మహేష్ తెలిపారు. అలాగే ఆలయం లో పలువుపు ప్రత్యేక పూజలు చేశారు.

**కాళేశ్వరం ఆలయంలో పూజలు చేసిన అదిలాబాద్ జిల్లా జెడ్జి**

శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయం లో ఆదిలాబాద్ జిల్లా జడ్జ్ కే.ప్రభాకర్ రావు కుటుంబ సమేతం గా పూజలు చేశారు. మీరు ఆలయం వద్దకు రాగా ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అక్క డి నుండి ఆలయంలోకి చేరుకొని గణపతి వద్ద పూజలు చేశాక కాళే శ్వర ముక్తే శ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు . అనంతరం పార్వతి అమ్మవారి ఆలయంలో పూజలు చేశాక ఆశీర్వచన మండపంలో అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేష వస్త్రాల తో సన్మానం చేశారు.



# ఛీ..ఛీ..రోడ్డు

## ఆదమరిస్తే అంతే సంగతులు..



- అప్పుడే పగుళ్ళు
- ఆదమరిస్తే అంతే సంగతులు
- రూ. 30 లక్షలతో నిర్మాణం
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం
- అధికారుల పర్యవేక్షణ లోపం
- నాణ్యతా ప్రమాణాలకు దూరం
- సీసీ రోడ్డు నిర్మాణంలో నిబంధనలకు తిలోదకం
- తక్షణ మరమ్మత్తులకే డిమాండ్ చేస్తున్న ప్రజలు
- కాంట్రాక్టర్‌పై చర్యలకు వినతి

**బాన్సువాడ,నవంబర్ 09(డిడి9 వార్త) :** బాన్సువాడ నియోజకవర్గం,బీర్కూర్ మండలంలోని బరంగేడ్గి గ్రామంలో ఇటీవల మహాత్మగాంధీ ఉపాధిహామీ పథకం క్రింద 30 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సీసీ రోడ్ కొన్ని నెలలు గడవకముందే పగుళ్లు పడి, రోడ్డు విరిగి గ్రామస్థులకు ఇబ్బందులు కలిగిస్తోంది. రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యత నియంత్రణ లేకపోవడమే దీనికి ప్రధాన కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి, రోడ్డు నిర్మాణం పూర్తయ్యాక కేవలం కొద్ది నెలల్లోనే పగుళ్ల కనిపించాయి. రోడ్డు ఇరువైపులా మోరం కూడా వేయకపోవడంతో వాహన దారులకు,ప్రజలకు ఇబ్బందులు కలుగు తున్నాయి ఎదురుగ వచ్చే వాహనాలకు సైడ్ ఇవ్వడానికి వెళ్లే పరి స్థితి లేకపో యింది.ఆదమరిస్తే క్రిందపడిపోవడమే ఇంత త్వరగా పగుళ్ల రావడం అంటే పనులు నాణ్యతా ప్రమాణాలు పాటించ కపోవడమే కాంట్రాక్టర్ నిర్లక్షమే అని గ్రామ స్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత శాఖ అధికారులు సంప్ర దించి రోడ్డును పరిశీలించి, కాశం ట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.రోడ్డు నిర్మాణానికి ప్రభు త్వం కోట్ల రూపాయల నిధులు కేటాయించినప్పటికీ, కాంట్రాక్టర్‌ల నిర్లక్ష్యంతో ప్రజాధనం వృథా అవుతోందని వారు పేర్కొన్నారు. గ్రామస్థుల అభిప్రాయం ప్రకారం, రోడ్డును తక్షణమే మరమ్మతు చేసి, భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యాన్ని పునరావృతం కాకుండా చూడాలని అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

# ఘనంగా కనకదుర్గ మహా జాతర



**బజార్ హత్నూర్, నవంబర్ 8(డి డి 9 వార్త) :** బజార్ హత్నూర్ మండలంలోని కనకాయి శివారంలోని కడెం, బండరేవ్ నదులు జంట జలపాతంలున్న చక్కని వాతావరణంలోని కనకదుర్గమ్మ సన్నిధానంలో ఆదివారం రోజు మహా జాతర ఘనంగా జరిగింది. వివిధ, దూర ప్రాంతంలనుంచి అధిక సంఖ్యలో భక్తుల రాకతో ఈ ప్రదేశం మొత్తం భక్తుల, సందడి, జలపాతం లసవ్వడి,పక్షులకిలకిలరావములతో వైభవంగా జాతర కనువిందుచేసింది. భక్తులు క్యూ పద్దతిలో దుర్గ దేవిని దర్శనం చేసుకొని మొక్కిన మొక్కులు తీర్చుకోవడం, టెంకాయలు కొట్టడం ఒక క్రమ పద్దతిలో జరుగునట్లు దుర్గమ్మ కమిటీ వారు చర్యలు తీసుకొన్నారు.వచ్చిన భక్తులకు భోజన సౌకర్యం కల్పించారు. దుకాణంలు, వాణిజ్య సముదాయము లువెలిశాయి.ప్రభుత్వం వారు ఈ దుర్గమ్మ గుడికి దేవాదాయ శాఖ ద్వారా నిదులు మంజూరుఇప్పించితారురోడ్డు,మంచి నీటి కోనేరు, జల పాతంల వద్ద భద్రత బోర్డులు, ఇతర రక్షణ చర్యలు, తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక్కడ ఉన్న గిరిజనుల ఆరాధ్య దైవం భీమన్న దేవునికి గుడి నిర్మాణం కల్పించాలని భక్తుల కోరిక. ఐ టీ డి ఏ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, రెవిన్యూ వారుకల్సి సమన్వయతో ఈ ప్రదేశం పర్యాటకుల, దుర్గ, భీమన్న దేవుని భక్తుల కోరికమేరకు చర్యలు తీసుకొని అభివృద్ధి పర్చాలని పలువురివిజ్ఞప్తి.

# కార్మికులకు వెన్నుముక లాంటి యూనియన్ సీఐటీయూ

- జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు
- ప్రభుత్వాలు కార్మికుల పట్ల అలసత్వం విడనాడాలి
- రైతు సంఘం నాయకులు కీలారు సురేష్
- మండల కన్వీనర్‌గా గుగులోతు నరేష్
- కో కన్వీనర్‌గా బోయినపల్లి వీరబాబు




**బోనకల్,నవంబర్9,(డిడి9వార్త):** సిఐటియు మండల మహాసభ ఆదివారం మండల కేంద్రంలో బూర్గుల అప్ప చారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకి సీఐటీయూ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు ముఖ్య అతిథులుగా హాజం ˝య్యారు. సంఘ టిత, అసంఘటిత కార్మికుల ఆశాజ్యోతి ,కార్మికులకు వెన్నుముక లాంటి యూనియన్ సిఐటియు అని,కార్మికుల ఐక్యతే సమస్యల పరిష్కారానికి మార్గమని, కార్మికుల ఐక్యత వల్లే అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక విప్లవం వచ్చి పారిశ్రామికవేత్తల మెడలు వంచారని,భయపడితే సమస్యలు పెరుగుతాయని ధైర్యంగా పోరాడితే సమస్యలు పరిష్కారం అవుతాయని శీలం నర్సింహారావు అన్నారు.మండల రైతు సంఘం నాయకులు కిలారు సురేష్ మాట్లాడుతూ సిఐటియు ద్వారా కార్మికులు అనేక సమస్యలు పరిష్కరించుకున్నారని, ప్రభుత్వాలు కార్మికుల పట్ల అలసత్వం విడనాడి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించినప్పుడే వారి శ్రమకు తగ్గ ఆదాయం వస్తుందని, ప్రభుత్వం కార్మికులకు ఉచిత జీవిత బీమా, హెల్త్ కార్డ్స్, ఆర్థిక సహకారం అందజేయాలని కోరారు.

అనంతరం సిఐటియు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల కన్వీనర్ గా గుగులోతు నరేష్, కో కన్వీనర్ గా బోయినపల్లి వీరబాబు ఎన్నికయ్యారు.

# నిజామాబాద్ 4వ టౌన్ ఎస్‌హెచ్‌వోగా సతీష్ కుమార్



**నిజామాబాద్, నవంబర్ 09 (డీడీ9 వార్త) :** నిజామాబాద్ నగరంలోని నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్ ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఆయా ఠాణాల పరిధిలో కేసులు పెరగడం, శాంతి భద్రతల పరిరక్షణ అవసరాల రీత్యా ఈ కీలక మార్పు జరిగింది. ఇది వరకు నిజామాబాద్‌లోని నాలుగో ఠాణా, రూరల్ పోలీస్ స్టేషన్లకు ఎస్సైలు ఎస్‌హెచ్‌వోలుగా వ్యవహరించేవారు. ఇప్పుడు ఇన్‌స్పెక్టర్లను ఎస్‌హెచ్‌వోలుగా నియమించాలని పోలీస్ కమిషనర్ నిర్ణయించారు. ఈ ప్రతిపాదనకు ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఆమోదం తెలపగా, తదనుగుణంగా ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్‌ను నాలుగో టౌన్ ఎస్‌హెచ్‌వోగా నియమిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

# మైసమ్మ గుడుల శుద్ధి

**పెద్దపల్లి,నవంబర్ 09(డీడీ9 వార్త):** గోదావరిఖని లో కూల్చివేయబడిన మైసమ్మ గుడుల కు హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యం లో శుద్ధి నిర్వహించారు.అనంతరంఅమ్మవారికి కోళ్ల మొక్కులను సమ ర్పి ంచారు. పారి శ్రామిక ప్రాం తం లో 46మైసమ్మ గుడులను ము న్సి పల్ అధికారులు కూల్చివే యడం తో ప్రజానీకం నుండి తీవ్ర అగ్ర హం వ్యక్తం చేయడం విధితమే. బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ జనగామ మండల అధ్యక్షు లు గుండబోయిన భూమయ్య, జి ల్లా ఉపాధ్యక్షులుము స్కుల భాస్క ర్ రెడ్డి,పిడుగు కృష్ణ, మచ్చ విశ్వాస్, బండారి శ్యాం కు మార్, బియ్యాల మహేందర్, జక్కన బాలు ,జక్కుల ప్రవీ ణ్,పద్మ, జన గామ శివ రామ్ ,శివ,అందే రాజ్ కుమార్ చారి, మీస వికాస్ ,బుంగ మహేష్ మరి యు పాల్గొన్నారు...

# మొక్కిన మొక్కుతీర్చుకొన్నారు

- దుర్గమ్మ దీవెనతో డిగ్రీ కళాశాల అధ్యాపకులుగా ఉద్యోగంవచ్చింది...



**బజార్ హత్నూర్, నవంబర్ 8 (డిడి9వార్త):** బజార్ హత్నూర్ మండలంలోని కనకదుర్గ సన్నిధిలో ప్రతీ ఏటా మహాజాతర జరుగుతున్న క్రమంలో గతసంవత్సరం సోనాల మండలంకి చెందిన బోయినపల్లి రాములు, లక్ష్మిలు వారి కుమార్తె బోయినపల్లి జ్యోతికి ప్రభుత్వ ఉద్యోగం రావాలని కనక దుర్గమ్మకు మొక్కు మొక్కుకున్నారు. ఆమెకు ఇటీవల ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులుగా ఉద్యోగం వచ్చింది. ఈ సంతోషంలో బజార్ హత్నూర్ మండలం లోని కనక దుర్గమ్మ దీవెన వల్లనే అని బావించిన బోయిన పల్లి జ్యోతి తల్లిదండ్రులు ఆదివారం రోజు కనక దుర్గమ్మ మహా జాతర సందర్భంగా దుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. వారు మొక్కిన మొక్కు ప్రకారం "తులం బంగారాన్ని" మొక్కుగా చెల్లించుకున్నారు. ఈఆలయ కమిటీ సభ్యులుగిర్నూర్ గ్రామ పెద్దలు వారిని శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గవ్వల దేవేందర్, సోన్న నారాయణ, మాడిగే జలెందర్, గిర్నూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు కతుపూర్ మహేందర్, దిలీప్, లింగయ్య, జైపాల్, భీమేష్, లక్ష్మణ్, సాయి చైతన్య, సత్యనారాయణ, నాగేష్, విజయ్ సత్యం పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాటిబండ్ల జానకమ్మ చిత్రపటానికి వాసిరెడ్డి రామనాధం ఘన నివాళి



**బోనకల్,నవంబర్9,(డిడి9 వార్త):** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాటిబండ్ల సుబ్బారావు మాతృమూర్తి పాటిబండ్ల జానకమ్మ ఇటీవల మృతిచెందగా,ఆదివారం దశదిన కర్మ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం జానకమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు వంగాల రామకోటి, గ్రామ నాయకులు వనమా అశోక్, మందడపు వెంకటి, సాదినేని సురేష్ వివిధ పార్టీల నాయకులు వాసిరెడ్డి పురుషోత్తమరావు,చెరుకూరి జగ్గయ్య,చెరుకూరి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి బస్ స్టాండ్ ప్రజల కోసమా..?

# పార్కింగ్ కోసమా..?

**పెద్దపల్లి, నవంబర్ 9 (డీడీ9 వార్త):**ప్రజల సౌకర్యం పేరుతో సింగరేణి నిధులతో నిర్మించిన బస్ స్టాండ్‌లు ఇప్పుడు ప్రజలకు కాకుండా వాహనాల పార్కింగ్, వ్యాపార ప్రయోజనాల కోసం వాడుతున్నారనే విమర్శలు మండి పడుతు న్నాయి. ఈ వ్యవహారంపై బీజేపీ నాయకుడు, ఎంపీటీసీ ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు మొల్మూరి శ్రీనివాస్ ఘాటుగా స్పందిం చారు .సింగరేణి డబ్బుతో నిర్మించిన సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో లేకపో వడం సిగ్గుచ టు. నిర్మాణం పూర్తయినా ప్రజలకు అందుబుటులోకి ఎందుకు తీసుకు రావడం లేదు? అని ఆయన ప్రశ్నించారుపాత బస్ స్టాండ్‌లో టాయిలెట్లు కూల్చివేయడంతో మహిళలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. వెంటనే కొత్తగా కనీసం నాలుగు టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, కొత్త బస్ స్టాండ్‌ను ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.అదే విధంగా, మంథని డిపో అధికారులు అన్ని బస్సులు కొత్త బస్ స్టాండ్ వద్దే ఆగేలా చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ సూచించారు.రిప్రజల డబ్బుతో చేసిన నిర్మాణాలు ప్రజలకే ఉపయోగపడాలి... లేనిపక్షంలో బహిరంగ ఆందోళనకు సిద్ధం అవుతాం అని హెచ్చరించారు.

# కోటగుళ్ళ సందర్శన కొత్త అనుభూతిని మిగిల్చింది

- రాతి నిర్మాణాలు అద్భుతం ... శిల్ప సంపద ఎంతో ఆకట్టుకుంది
- కోటగుళ్ల ను సందర్శించిన ట్రైని ఐ ఏ ఎస్ ల బృందం , స్వామి వారికి ప్రత్యేక పూజలు

**భూపాలపల్లి నవంబర్ 9( డిడి 9 వార్త )** కాకతీయులు నిర్మించిన కోటగుళ్ళ సందర్శన కొత్త అనుభూతిని మిగిల్చిందని శిక్షణ ఐఏఎస్ బృందం సభ్యులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం నాడు ఐఏ ఎస్ ల శిక్షణ బృందం అనురాగ్ రంజ న్, పటాస్‌రాజ్, కృష్ణ ఝావి పశయన తన్వర్,కృష్ణ సి,విశేష్ సింగ్, తుషార్ సింగ్, ఆదిత్య సింగ్,మయాంక్ ఖండేల్వా ల్,మణి మాల ఎన్, విశాల్ సింగ్,పవార్ అక్ష య్ విలాస్, రితికా రాత్ , కోటగు ళ్లను సందర్శి ంచారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్య ంలో ఆలయ అర్చకులు జూలపల్లి నా గ రాజు వీరికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆల యంలో సాంప్రదాయబద్ధంగా స్వా మివారికి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. పూజా అనం తరం అర్చకులు నాగరాజు శాలువా లు, పూలమాలలతోఘనంగా సన్మాని ం చి ఆశీర్వ చనాలు, తీర్థప్రసా దాలు అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం తాళ్లప ల్లి యాదగిరి గౌడ్ 2వివరించారు. ఆల య చరిత్రను తెలుసుకొన్న అధికా



రుల బృందం సంతోషం వ్యక్తం చేశా రు. అనంతరం శిక్షణా ఐ ఏ ఎస్ అధికారులు మాట్లాడుతూ కోటగుళ్లను సందర్శించడం ఇక్కడి ఆలయాలు తమను ఎంతో ఆకట్టుకుందని తెలిపా రు. రాతి కట్టడాలు ఎంతో అద్భు తంగా ఉన్నాయన్నారు. సుమారు గంట పాటు ఆలయ ప్రాంగణంలోనే గడిపి ఫోటోలు వీడియోలు చిత్రీకరిం చుకున్నారు. వారి వెంట గణపురం ఎస్ఐ రేఖ అశోక్, మహా ముత్తారం డీటీ సందీప్, గణపురం ఆర్ఐ చెక్క దేవేందర్, గుడాల తిరుపతి రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ బూడిద టెండర్లపై సీబీఐ విచారణ జరిపించాలి

- కోట్ల రూపాయల దందా బహిర్గతం అవుతుందంటున్న ఏఐటీయూసీ నేత కడారి సునీల్



**పెద్దపల్లి,నవంబర్ 09(డీడీ9వార్త) :** ఎన్టీపీసీ బూడిద టెండర్లలో భారీ స్థాయిలో అవినీతి, అక్రమ లావాదేవీలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, వాటిపై సీబీఐ ద్వారా పూర్తి స్థాయి విచారణ జరిపించాలని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ డిమాండ్ చేశారు.గత పది సంవత్స రాలుగా బూడిద టెండర్ల పేరుతో కోట్ల రూపాయల గోల్మాల్ జరుగుతోందని, ఎవరి చేతులు మారాయో బహిర్గతం చేయాల్సిన సమయం వచ్చిందని ఆయన అన్నారు. ఎన్టీపీసీ పరిధిలో బూడిద మాఫియా రోజురోజుకు పెరుగుతోందని, టెండర్ల పేరుతో కొందరు బంగారు బిజినెస్ చేస్తున్నారని ఆయన విమ ర్శించారు.ఎన్టీపీసీ యాజమాన్యం పక్క గ్రామాల ప్రజల జీవనానికి నష్టం కలిగించే విధంగా బూడిదను నిర్లక్ష్యంగా పారవేస్తోందని, పర్యావరణం దెబ్బతింటున్నా అధికారులు నిశ్చలంగా చూస్తున్నారని సునీల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పది సంవత్సరాల కాలంలో జరిగిన అన్ని టెండర్ల లావాదేవీలను సీబీఐ ద్వారా విచారణ జరిపిస్తే అసలు దందా బయటపడుతుంది అని ఆయన హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే విచారణకు ఆదేశించి, టెండర్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి



- బీటీపీ ఎస్, సీ ఎస్ ఆర్ నిధులు నిర్వాసితగ్రామాల అభివృద్ధికి ఉపయోగించి
- స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**మణుగూరు/ నవంబర్ 9 డి డి 9 వార్త ( ప్రతినిధి )** బి టి పి ఎస్, సి ఎస్ ఆర్ నిధులు నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలని, నిర్వాసి త గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యా, వైద్యం, విద్యుత్తు, త్రాగునీరు తది తర మౌలిక సమస్యలను పరిష్క రించాలని, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు రోడ్డు తక్షణమే నిర్మాణం చేయాలని, దుమ్ము, ధూళి నివారించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలనికోరుతూ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు గారికి, జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వాసిత గ్రామాల ప్రజలు భూములు కోల్పో యి, ఉపాధి కోల్పోయి, దుమ్ము, ధూళితో ఇబ్బంది పడుతూ అనారోగ్యాల పాలు అవుతుంటే, బి టి పి ఎస్, సి ఎస్ ఆర్ నిధులతోటి నిర్వాసిత గ్రామాల సమస్యలను పరిష్కరించాల్సి ఉండగా నిర్వాసిత గ్రామాల సమస్యల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ సిఎస్ఆర్ నిధులు బయట ప్రాం తాలకు తరలించడం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు నిర్వాసిత గ్రామాల సమస్య లపై దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరి ంచాలన్నారు. నిర్వాసిత గ్రామాల సమస్య లన్నీ వివరంగా వ్రాసి ఎమ్మెల్యే గారికి, కలెక్టర్ గారికి రాతపూర్వకంగా ఇవ్వడం జరిగింది అన్నారు. ఎమ్మెల్యే గారు నిర్వాసిత గ్రామాల సమస్యలను పరిష్కరిస్తామని హామీఇచ్చారన్నారు. నిర్వాసిత గ్రామాల సమస్యల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే మా పార్టీ ఆధ్వర్య ంలో కలిసి వచ్చే అన్ని పార్టీలను, సంఘా లను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందో ళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)నాయకులు చెట్టుపెల్లి, నాగేశ్వరరావు, పి. సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## ధాన్యం కొనుగోళ్లను చేయాలి

### సీపీఎం రమేష్ బాబు డిమాండ్

**నిజామాబాద్, నవంబర్ 09(డీడీ9 వార్త) :** ప్రభుత్వం యొక్క జాగ్రత్త లేమి కారణంగా వరి రైతులు ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతింటున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు తీవ్రంగా విమర్శించారు. ధర్పల్లి మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడిన ఆయన ధాన్యం కొనుగోలు ప్రక్రియను తక్షణమే వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల అకాల వర్షాల వల్ల పొలాల్లోని, రోడ్లపైని ధాన్యం పూర్తిగా తడిసిపోవడానికి కొనుగోలులో జరిగిన జాప్యమే కారణమని రమేష్ బాబు స్పష్టం చేశారు. ఈ పరిస్థితిని ఆసరాగా తీసుకున్న దళారులు మరియు రైస్?మిల్లర్లు తక్కువ ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా, ప్రభుత్వ ఐకేపీ కొనుగోలు కేంద్రాలలో కూడా క్వింటాలుకు ఆరు కిలోల వరకు తరుగు తీయడం, తడిసిన ధాన్యం ధరను మరింత తగ్గించడం వల్ల రైతులు నష్టాల పాలవుతున్నారని ఆయన వాపోయారు. ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలు లేక రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద, రోడ్లమీద పడిగాపులు కాస్తున్నారని, కాబట్టి తరుగు లేకుండా గిట్టుబాట ధర చెల్లించి, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రమేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు.

# విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం

- కేవీఆర్ హాస్పిటల్ లో 24 గంటలు గైనకాలజిస్ట్ సేవలు అందుబాటులో
- పముఖ వైద్యులు డాక్టర్ కోటా రాంబాబు







**మధిర,నవంబర్9,(డిడి9 వార్త):** మధిర మండలం సిరిపురం గ్రామంలో కె.వి.ఆర్ జనరల్ అండ్ ఎమర్జెన్సీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనట్లు నిర్వాహకులు డా.కోట రాంబాబు తెలిపారు.స్త్రీ ప్రసూతి శస్త్ర చికిత్స ,ఇన్ఫెర్టిలిటీ నిపుణురాలు డా. యు. హర్షిత ,డా.అరుణ కుమారి వైద్య సేవలు అందించగా గర్భిణీ స్త్రీలు,వివిధ సమస్యలతో బాద పడుతున్న మహిళలు దాదాపు 150 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు వినియోగించుకున్నారని తెలిపారు.అవసరమైన వారందరికీ ఉచితంగా పొట్ట స్కానింగ్ తీసి రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.కెవిఆర్ హాస్పిటల్ లో గైనకాలజిస్ట్ వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటారని మధిర పరిసర ప్రాంత ప్రజలు ఈ వైద్య సేవలు వినియోగించుకోవాలని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి,చీదిరాల వెంకటేశ్వరరావు,వనమా పిచ్చయ్య,కంటసాని అప్పారావు, బలవంతపు రాజేష్, కారుమంచి శేఖర్ పాల్గొన్నారు.

# ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోండి




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, నవంబర్ 9, డిడి9 వార్త** జాతీయ న్యాయ సేవల దినోత్స వం నవంబర్ 9 సంద˘ర్భ ంగ ఆదివారం పాల్వంచ మండలం, వికలా ంగుల కాలనీ లో న్యా యఅవగాహనా కా ర్యక్రమం ను జిల్లా ప్రధా న న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కా ర్య క్రమం లో ముఖ్య అతి గ పాల్గొన్న కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్య క్షుడు లక్కినేని సత్య నారాయణ మాటాడుతు సమా జంలోని బ లహీన వర్గాల వారికి, దివ్యాంగులకు న్యాయ సహాయం పొందడంలో ఉన్న హక్కులు, అవకా శాలపై ప్రసంగించారు .ఆర్థిక, సామాజిక లేదా ఇతర కారణాల వల్ల న్యాయ సహాయం పొం దలేని వారికి ఉచితంగా, సమర్థవంతంగా న్యాయ సేవలు అందించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. న్యాయ సేవల అధికార సంస్థల చట్టం-1987 అమలులోకి వ చ్చిన సందర్భాన్ని పుర స్కరించుకుని దీనిని ప్రతి సంవత్సరం నవంబర్ 9న జరుపుకుంటారనిఅ న్నారు. ఈ సంద ర్భం గ ఉచిత న్యాయ సహాయ పథకాలు, లోక్ అదాలత్, మధ్యవ ర్తిత్వం, పారా లీగల్ వాలంటీర్ల సేవలు, దివ్యాంగుల హక్కులు, చట్టాల అంశాల పై కాలనీవాసులకు వి పుల ంగావివరి ంచారు. ఆదాయ పరిమితిలో ఉ న్నవారు, షెడ్యూల్డ్ కు లాలు/తెగలకు చెందినవారు, మహిళలు, పిల్ల లు, దివ్యాంగులు వంటి వారికి ఉచిత న్యాయ సే వ ఓలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. న్యాయ పరమైన సమస్యలు ఏమైనా ఉంటే న్యాయ సేవ లను సద్వి నియో గం చేసు కోవా లని, నిస్సహాయతతో న్యాయా నికి దూరం కాకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్పెషల్ జ్యూడ˙షల్ సెకండ్ క్లాస్ మేజి స్ట్రేట్ మెండు రాజమల్లు మాట్లాడుతు చట్టం ముందు అందరూ సమాను లేనని పేర్కొ న్నారు. పేద తారత˘మ్యం లేకుండా అంద˘రికీ న్యాయ సేవలు అందు బాటులో ఉం టాయని అన్నారు. పేదలు ఎలాంటి ఖర్చు లేకుండాన్యాయసేవాది , కార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు పొంద˘వచ్చునని తెలిపారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, బార్ అసోసియేషన్ ఉప అధ్య క్షులు జె. గోపి కృష్ణ, న్యాయ వాదు ంలు ఎర్రపాటి కృష్ణ, హరి, దేఎ˘ందర్, పారా లీగల్ వాల ంటీర్స్ బి. బీక్షమయ్య, ఎం. జానకిరామ్, కె. వీరభద్రం, బి. రా జమణి, ఎ. జి. వో ర మా దేవి, పాల్గొన్నారు.

# భద్రాద్రి టీవీవీపీ ఆసుపత్రులు భేష్

- సీఆర్ఎం జాతీయ బృందం కితాబు




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, నవంబర్ 9, డిడి9 వార్త** జిల్లాలో వైద్య సేవలు, ప్రమాణాలు పరిశీలించడాని వచ్చిన సిఆర్ఎం ( కామన్ రివ్యూ మిషన్) బృంద సభ్యులు డాక్టర్ జి బి సింగ్ రాష్ట్ర స్థాయి లో నిన్న ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక లో జిల్లాలో తాము పరిశీలించిన ఇల్లందు, భద్రాచలం ఆసుపత్రుల సేవలపై ప్రత్యేక ప్రస్తావన తెచ్చారు .మారుమూల ప్రాంతాల్లో సైతం స్పెషలిస్ట్ వైద్య సేవలు అద్భుతంగా అందుతున్నాయని, మంచి ప్రమాణాలు సైతం పాటిస్తూ నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని కొనియాడారు . అన్ని స్థాయిలలో సిబ్బంది సైతం ఎంతో శ్రద్ధ, అంకిత భావంతో తో సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆసుపత్రులలో అన్ని వార్డుల ను క్షుణ్ణం గా పరిశీలిం చిన ప్పుడు చాలా మంది రోగులతో తాము మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నామని , వైద్య సేవల పై అందరూ చాలా సంతృప్తిగా ఉన్నారని అన్నారు. ఆసుపత్రులు లో వార్డులు, ఆపరేషన్ థియేటర్ , లేబర్ రూమ్ లు చాలా బాగా నిర్వహిస్తున్నారని, సానిటేషన్ కూడా బాగుందని కితాబిచ్చారు. జిల్లాలోని డయలిసిస్ సేవలు కూడా చాలా బాగున్నాయని అన్ని సెంటర్స్ లో అన్ని బెడ్స్ నిండి ఉన్నాయన్నా సంగతి తాము గమనించామని తెలిపారు. ఇల్లందు ఆసుపత్రి లో భవన స్థలం తక్కువ ఉన్నప్పటికీ సేవ లు స్థాయికి మించి చేస్తున్నారని తెలి పారు. మారుమూల ప్రాంతాల్లో సైతం రేడియాలజిస్ట్ , మత్తు వైద్యులు , ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సరిపడా స్థాయిలో ఉండడం , టిఫా స్కాన్ సేవలు సైతం ఉండడం విశేషం అని తెలిపారు. భద్రాచలం ఆసుపత్రి జిల్లాకే గర్వకారణం అని, 200 పడకలతో ఐసీయూ, ఎస్ఎన్సియు , ఎన్ ఆర్ సి, ఆపరేషన్ థియేటర్ సేవలు అద్భుతంగా ,ఆదర్శంగా ఉన్నా యన్నారు. తీవ్ర స్థాయిలో సిబ్బంది కొరత ఉన్న వాటిని అధిగమించి అక్కడ ఉన్న సిబ్బంది ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని కితాబిచ్చారు. సిబ్బంది కొరత తీరితే మరింత సేవలను అందించే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అన్ని స్థాయిలో ఆసుపత్రిలో ప్రమాణాల విషయం లో నిరంతరంగా శిక్షణ ఇవ్వాలని ప్రభు త్వాన్ని సూచించారు. ఆసుపత్రు లలో మౌలిక వసతులు , సీ ఎస్ ఆర్ నిధుల వినియోగం ఇతర విషయాలలో జిల్లా కలెక్టర్ మద్దతు, ప్రోత్సాహం బాగుందని వారు తెలిపారు. ఈ సమావేశం లో సి ఆర్ ఎం సభ్యులతో పాటు రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ కమీషనర్ సంగీత సత్యనారాయణ, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ కుమార్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్, భద్రాద్రి జిల్లా డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు, డీఎం హెచ్ ఓ డాక్టర్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఇన్సూరెన్స్‌పై

# యాజమాన్యం నిర్లక్ష్యం!

- 10 వేల మంది కార్మికులకు ఖాతాలే లేవు కాంట్రాక్టు కార్మికులకు ఇన్సూరెన్స్ పూర్తి స్థాయిలో అమలు చేయాలి!
- ఐఎఫ్టియు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న డిమాండ్

**పెద్దపల్లి,నవంబర్ 09(డీడీ9 వార్త):** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఇన్సూరెన్స్ అంశంలో యాజమాన్యం ప్రైవేట్ బ్యాంకులు హెచ్‌డీఎఫ్‌సీ, పంజాబ్ నేషనల్ బ్యాంకులతో చేసుకున్న ఒప్పందాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని సింగరేణి కోల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న డిమాండ్ చేశారు.సింగరేణి యాజమాన్యం కార్మికుల ఇన్సూరెన్స్ విషయంపై బ్యాంకర్లతో కలిసి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించకపోవడంతో ప్రమాదం జరిగితే కార్మి కులు, వారి కుటుంబాలు నష్టపోతున్నారని ఆయన అన్నారు. నవంబర్ 8న హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో బ్యాంకర్లతో జరిగిన సమావేశంలో సిఎండీ బలరాం నాయక్ 50 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ అమలు చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ, ఇప్పటికీ సింగరేణి వ్యాప్తంగా 10,319 మంది కార్మికులకు బ్యాంకు ఖాతాలు లేవని వెంకన్న తెలిపారు.బ్యాంకు అధికారులు చదవ లేని వారు సంతకం చేయరా అనే పేరుతో కార్మికులకు ఖాతాలు ఇవ్వడం లేదని, ఇప్పటికే ఖాతాలు తెరిచిన వారికి కూడా అగ్రిమెంట్ ప్రకారం ఇన్సూరెన్స్ ఎలా చెల్లించబడుతుందో వివరించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏదైనా ప్రమాదం జరిగితే కార్మికుల కుటుంబాలు ఇబ్బందులు పడే పరిస్థితి వస్తోందని, ప్రతి డివిజన్‌లో కాంట్రాక్టు కార్మికులతో సమావేశాలు నిర్వహించి, బ్యాంకు అధికారులు అగ్రిమెంట్‌వి ధివిధానాలను వివరి ం చాలని ఆయన కోరారు.ఇప్పటికైనా యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల ఇన్సూరెన్స్ ఒప్పందాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని సిఎండీ బలరాం నాయక్ తక్షణం చర్యలు తీసుకోవాలని ఆకుల వెంకన్న డిమాండ్ చేశారు.

# అటవీ భూముల్లో అక్రమ తవ్వకాలు

- జెసిబి సీజ్ చేసిన అటవీశాఖ అధికారులు
- మహదేవపూర్ డిపో కు తరలింపు



**కాటారం, నవంబర్ 09 ( డి డి 9 వార్త )** భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ అటవీ రేంజ్ పరిధిలోని అన్నారం బీట్ పరిధి లో అక్రమంగా మట్టితవ్వకాలను చేస్తుండగా అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. అటవీ భూ మిల్లో అక్రమంగా మట్టిని తవ్వుతు వాహనాల ద్వారా తరలిస్తున్నారనే సమాచారం అందుకున్న అన్నారం బీట్ అధికారి సంఘటన స్థలం కు చేరుకొని అక్కడ తవ్వకాలు జరుపుతున్న జెసిబి ని సీజ్ చేసి మహాదేవపూర్ అటవీశాఖ డిపోకు తరలించారు. ఈ విషయం పై బీట్ అధికారి అంజయ్య ను చర˘వాణి ద్వారా వివరణ కోరగా మట్టి త వ్వకాలకు ఏవిధమైన అనుమతులు తవ్వకాలు చేస్తున్న యంత్రాలను సీజ్ చేసి డిపోకు మని అయన తెలిపారు.

# దొంగల ముఠా అరెస్ట్



**కాటారం నవంబర్ 9( డి డి 9 వార్త)**జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్న ఐదుగురు సభ్యులు గల దొంగల ముఠాను పట్టుకున్నట్లు డిఎస్పి సూర్యనారాయణ తెలిపారు. శనివారం రాత్రి కాటారం డిఎస్పీ కార్యాలయంలో ఆయన వివరాలు వెల్లడించారు. తక్కువ ధరకు బంగారం ఇస్తానని నమ్మబలుకుతూ కాటారంలో ఓ సూపర్ మార్కెట్ యజమానినీ ఆర్థికంగా మోసం చేయడం తో పాటు, కాటారం పోలీస్ స్టేషన్ పరిధి లోని నస్తురుపల్లి వద్ద వ్యక్తిపై భౌతిక దాడి చేసి, దారి దోపిడికి పాల్పడ్డ వారిని పట్టుకునేందుకు జిల్లా ఎస్పీ కిరణ్ ఖేరే ఆదేశాలతో ప్రత్యేక బృందాలుగా గాలింపు చర్యలు చేపడుతుండగా శనివారం కాటార%శీ% మండల పరిధిలోని చింతకాని గ్రామ శివారులో ఐదుగురు వ్యక్తులు, కాటారం నుండి మేడారం వైపు వెళ్తు అనుమానస్పదంగా కనిపించడంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా, సూపర్ మార్కెట్ యాజమానీతో పాటు, దాడి చేసి దారి దోపిడి చేసింది తామేనని నిందితులు ఒప్పుకున్నారు. విరంతా ప్రకాశం జిల్లాకు చెందిన రాజు సోలంకి , నాగపూర్ కు చెందిన పుణ్య బాల బాలచంద్ రాథోడ్, మీనా పుణ్య రాథోడ్, మహారాష్ట్ర కారేగావ్ కు చెందిన శాంతి విజయ సోలంకి, స్వప్న ఈశ్వర్ సోలంకి లని అయన తెలిపారు. , నిందితుల నుంచి 3 లక్షల 48 వేల నగదు, 6 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసును ఛేదించిన కాటారం సిఐ నాగార్జున రావు, ఎస్సై శ్రీనివాస్, ఎస్సై మహేష్, హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్, కానిస్టేబుల్ లు రాజు, నాగరాజు, రామారావు జంపన్న, ఐటీ కోర్ వేణులను ఎస్పీ అభినందించారనీ అయన తెలిపారు. ప్రజలు ఎవరూ దొంగల, మోసగాళ్ల బారిన పడవద్దని అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అలాగే ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుల్లు హరీ కుమార్ , గణేష్, లక్ష్మీ రాజ్, హరీష్, జగన్, శిరీష, జ్యోతి, స్వాతి హెూం గార్డు తిరుపతి పాల్గొన్నారు.